విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : ఎస్ఐ

కీసర,నవంబరు28,ప్రభాతవార్తః విద్యార్థులు ర్యాగింగుకు దూరంగా ఉండాలని కీసర ఎస్ఐ వెంకటేష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పుడమి పాఠశాలలో ర్యాగింగ్,డ్రగ్స్ పపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తోటి విద్యార్థులపై ర్యాగింగుకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తప్పవని అన్నారు.విద్యార్థులు ర్యాగింగుకు పాల్పడితే కలిగే అనర్థాలను ,సైబర్ క్రైమ్ నేరస్తుల చేతిలో మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు చక్కగా చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో పుడమి చైర్ పర్సన్ రాయిల హరిణి,వైస్ చైర్ పర్సన్ భవానీ,తల్లిదండ్రుల రిప్రెసింటేటివ్ మొరుగు రవీందర్,విద్యార్థుల సభ్యులు మొరుగు లిఖిత్,అడ్‌మినిస్ట్రేటివ్ స్టాఫ్ మెంబరు దేశ పాండే శ్రీ లక్ష్మీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

తలకొండపలి నవంబర్ 27,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మీసాల జంగయ్య (42) పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఖానాపూర్ గ్రామానికి చెందిన మీసాల జంగయ్య ఈనెల 24న తను పనిచేస్తున్న పొలం దగ్గర పురుగుల మందు సేవించాడు. దీంతో అదే రోజు హుటా హుటిన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా ఈ నెల 28న అర్ధరాత్రి ఆసుపత్రిలో మృతి చెందాడు. గురువారం నాడు గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో గురువారం రాత్రి స్వగ్రామం ఖానాపూర్ కు తరలించారు. మీసాల జంగయ్య ఇదే గ్రామానికి చెందిన పిట్టల నరసింహకు చెందిన 0.20 ఎకరాల భూమిని తాకట్టుపెట్టి కొంత నగదు తీసుకున్నాడని గత కొన్ని నెలలుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినా ఇవ్వకపోగా ఈనెల 24న పురుగుల మందు సేవించి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మృతునికి భార్య సైదమ్మ, చిన్న పిల్లలు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన పరిచారు

అక్రమంగా మట్టిని తరలించిన వాహనాలు సీజ్

వార్తకు స్పందన

నవాబుపేట నవంబర్ 27,ప్రభాతవార్త : ఈ నెల 15 వార్త దిన పత్రికలో అక్రమ మట్టి తరలింపు నిఘావైఫల్యం అధికారుల నిర్లక్ష్యం అనే శీర్షిక ప్రచురితమైనా నేపథ్యంలో ఈ విషయంలో పోలీసులు గట్టినిఘా ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు అక్రమంగా మట్టిని తరలించే విషయం తెలుసుకున్న ఎస్ఐ అరున్‌కుమార్ ఇటీవల సిబ్బందితో కలిసి అక్రమంగా మట్టి తరలి స్తున్న నాలుగు టిప్పర్లను, ఒక జేసీబీని అదుపులోకి తీసుకున్నారు. సంబంధిత మైనింగ్ అధికారులకు వాటిని అప్పగించారు. వారు అక్రమంగా మట్టి తరలించిన వాహనాలకు జరిమాన కూడా విధించినట్లు సమాచారం. ఇటీవల స్థానిక పోలీసు స్టేషన్ సందర్శించిన ఐజీపీ సత్యనారాయణ, ఎస్పీ నారాయణరెడ్డిలు అక్రమ మట్టి తవ్వకాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించిన నేపథ్యంలో అప్రమత్తమైనా ఎస్ఐ అరున్‌కుమార్ అక్రమంగా మట్టిని తరలించే విషయాన్ని సవాల్‌గా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో నిఘా పెంచి అక్రమంగా మట్టి తరలించిన వారి గుట్టు రట్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందన తెలియజేశారు. ఏలాంటి అనుమతులు లేకుండా పిడికెడు మట్టిని తరలించిన చర్యలు తప్పవని అన్నారు. సెలవు రోజులు అదునుగా మట్టి తరలిస్తున్నట్లు తెలుస్తోందని ఆయన తెలిపారు. ఉన్నత అధికారులు కూడా ఈ విషయంలో తీవ్రంగా పపరిగణిస్తున్నట్లు చెప్పారు. మట్టి అవసరం అనివార్యమైతే సంబంధిత అధికారుల అనుమతులు విధిగా పొందాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గనుల్లో నాపరాయి నిల్వలు

పగుళ్లు బారుతున్న నాపరాళ్లు!

ఆర్డర్లు లేక వ్యాపారుల బెంబేలు
తడిసిమోపడవుతున్న కూలీల ఖర్చు
ప్రభుత్వ ఆర్డర్లు లేనిదే రికవరీ కష్టమే

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

నాపరాయి పరిశ్రమపై నల్లమబ్బులు కమ్ముకున్నాయి. నాలుగు నెలలుగా ఆర్డర్లు లేక వ్యాపారులు బెంబేలెత్తుతున్నారు. ఒకప్పుడు దేదిప్యమానంలా వెలుగొందిన ఈ పరిశ్రమ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నది. వికారాబాద్ జిల్లాలో తాండూరు నియోజకవర్గం, కర్నూలు జిల్లా బేతంచెర్ల, గుంటూరు జిల్లా మాచర్ల, ఒంగోలు జిల్లా మార్కాపురం, ఆదిలాబాద్, కడప, అనంతపురం ప్రాంతాలతో పాటు కర్నాటకలోని గుల్బర్గా, బెల్గాం జిల్లాలలో నాపరాయి గనులు ఉన్నాయి. గృహ నిర్మాణంలో నాపరాయి ఫ్లోరింగ్ చేసే మేస్త్రీలు కూడా తగ్గిపోవడం వంటి కారణాల వల్ల పరిశ్రమ గడ్డు పరిస్థితిలోకి కూరుకుపోతోంది. మరోపక్క పదేళ్లలో ప్రభుత్వ రాయల్టీలు మాత్రం పెరిగాయి. గనుల్లో తవ్వకాల కూలీలకు, పాలిషింగ్ కూలీలకు అమాంతంగా ధరలు పెంచాల్సి వచ్చింది. సరకు రవాణా, విద్యుత్ ఛార్జీలు కూడా భారంగా మారాయి. ఈ యేడాది వర్షాలు మొదలు కాగానే నాపరాతి గనుల్లో నీరు చేరి పనులకు ఆటంకమేర్పడింది. ప్రతియేటా వర్షాకాలంలో గిరాకీలు మందగించడం పరిపాటి. అయితే, అక్టోబరు నుంచి పుంజుకొని మే మాసాంతం వరకు నాపరాయి తవ్వకాలు, ఎగుమతులు కొనసాగుతాయి. కానీ ఈసారి అక్టోబరు నుంచి పెద్దగా ఆర్డర్లు లేక గనుల వద్ద, పాలిషింగ్ యూనిట్ల వద్ద సరకు నిల్వలు ఉన్నాయి. తక్కువ ధరలకు ఇస్తామంటున్నా ఆర్డర్లు రావడం లేదని వాపారులు వాపోతున్నారు. ఇక్కడి నాపరాయి చదరపు ఫీటు ధర రూ.18 నుంచి 23 రూపాయలే పలుకుతోంది. 2001లో తాండూరు, బేతంచర్ల, మార్కాపురం నాపరాయి ధర చదరపు ఫీటుకు రూ.10 రూపాయల వరకు ఉండగా, ప్రస్తుతం 8 రూపాయలు మాత్రమే పెంచి అమ్ముకుంటున్నారు. వంద చదరపు అడుగుల నాపారాయి (రఫ్)కు ప్రభుత్వం రాయల్టీ రూపేణా రూ.2,782 వసూలు చేస్తోంది. నాలుగేదేళ్ల క్రితం రూ.1250 మాత్రమే ఉన్న రాయల్టీ రెండింతలు పెరగడం గమనార్హం.

మూత పడుతున్న యూనిట్లు

తాండూరు నియోజకవర్గంలో లీజులు ఉన్న గనులు దాదాపు మూత పడుతున్నాయి. గిరాకీలు లేనందున నాపరాయి తవ్వకాలు నిలిపివేశారు. చాలా చోట్ల నిల్వలు పేరుకుపోయాయి. గనుల నుంచి నాపరాయి పాలిషింగ్ యూనిట్లకు తరలించే లారీల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది. ఈ ప్రాంతంలో రోజూ 300 వరకు లోకల్ లారీలు సరకు తరలించేవారు ఇప్పుడు వందకే పరిమితమైనాయి. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కూడా గండిపడుతోంది. ప్రతి యేటా రూ.10 కోట్ల వరకు వచ్చే ఆదాయంలో మూడోవంతు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. సిమెంట్ ఫ్యాక్టరీల ద్వారా వచ్చే ఆదాయంపైనే ఆధారపడింది. యేటా గనులు భూగర్భవనరుల శాఖకు రూ.80 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా అందులో సిమెంట్ ఫ్యాక్టరీల నుంచే సింహభాగం సమకూరుతోంది. ఆర్డర్లు లేనందున పాలిషింగ్ యూనిట్లు మూత పడుతున్నాయి. కేరళకు వెళ్లే రఫ్ రాళ్ల రవాణా కూడా దాదాపు నిలిచిపోయింది. తాండూరు ప్రాంతంలోనే 600 పైగా పాలిషింగ్ యూనిట్లు ఉంటే ఇపుడు 200 యూనిట్లు మాత్రమే పని చేస్తు న్నట్లు ఓ అంచనా. యూనిట్ల యజమానులు తమ వద్ద పని చేసే కూలీలకు అడ్వాన్సుల రూపంలో చెల్లిస్తున్నారు. కొంతమంది దూర ప్రాంతాల నుంచి వచ్చే కార్మికులు అడ్వాన్సుల డబ్బుతో ఉడాయిస్తున్నారు. జార్ఖండ్, కర్నాటక, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి కూడా కూలీలు ఇక్కడకు వస్తున్నారు. గనుల నుంచి పాలిషింగ్ యూనిట్ల వరకు సరకు రవాణా ఛార్జీలు కూడా పెరిగాయి. గతంలో రూ.950లకే లోడింగ్, అన్‌లోడింగ్ జరిగాయి. ప్రస్తుతం రూ.2 వేలకు పెంచారు. విద్యుత్‌ఛార్జీలు భారంగా మారాయి. ఒక్కో యూనిట్ నిర్వాహకులు ప్రతినెలా రూ.50 వేలకు పైగా విద్యుత్‌ఛార్జీలను చెల్లిస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 14 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నట్లు సమాచారం.

ప్రభుత్వ నిర్మాణాలకు ఆర్డర్లు ఇవ్వండి : వ్యాపారులు

ప్రభుత్వ భవన నిర్మాణాలకు తాండూరు నాపరాయి ఆర్డర్లు ఇచ్చి తమను ఆదుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు. రాజధానితో పాటు జిల్లాలలో, మండల స్థాయిలో ప్రభుత్వ నిర్మాణాలకు తమ రాయి ఉపయోగించాలని అంటున్నారు. నాణ్యమైన ఈ బండలు సరసమైన ధరలకే లభిస్తాయని చెబు తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలోనే పెద్ద ఎత్తున గనులు ఉన్నం దున పరిశ్రమలను ఆదుకునే దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు.



ఆర్డర్లు లేక పాలిషింగ్ యూనిట్లలో నిల్వలు

ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్.శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్.శంకర్ అన్నారు. వికారాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరానికి సంబందినీచి అన్ని సబ్జెక్టులలో సిలబస్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఉదయం పూట స్టడీ హౌర్స్ నిర్వహించాలని అన్నారు. చురుకైన విద్యార్థులను గుర్తించి ఎంసెట్, నీట్ ప్రవేశ పరీక్షలకనుగుణంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభించినందున, త్వరగా సిలబస్ ను పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతూ మొదటి సంవత్సరం బ్యాక్ లాగ్ సబ్జెక్ట్‌లు ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. తరుచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఇంటర్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. షెడ్యూల్ ప్రకారం తరచుగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పరీక్షా ఫలితాలను ఆయన సమీక్షించారు. ఫెయిల్ అయిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. అధిక పాస్ పర్సెంటేజ్ సాదించాలని ప్రిన్సిపాల్స్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు నర్సింహా రెడ్డి, రూపాలక్ష్మి, విజయకుమార్, బుచ్చిరెడ్డి, సురేశ్వర స్వామి, కుమార స్వామి, స్వర్ణలత, వెంకటేశ్వరరావు, మాక్బెల్, సీనియర్ అసిస్టెంట్ వినోద్, జూనియర్ అసిస్టెంట్ సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు.

లంబాడీలపై దమనకాండను తక్షణమే నిలిపివేయాలి

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్

షాద్‌నగర్, నవంబరు 28 (ప్రభాతవార్త) : లంబాడీలపై ప్రభుత్వం చేస్తున్న దమనకాండను వెంటనే నిలిపివేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి ఎల్‌హెచ్‌పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న దమనకాండను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. లగచర్ల, రోటీబండ తండా, తదితర తండాలకు చెందిన లంబాడీ రైతులకు సంబంధించిన భూములను ప్రైవేటు ఫార్మా కంపెనీల పేరుమీద తీసుకోవాలని చేస్తున్న ప్రయత్నాన్ని మానుకోవాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 149 మంది విద్యార్థులు చనిపోయారని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు చదువును దూరం చేయడం కోసం గురుకుల పాఠశాలలను, ఆశ్రమ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్లను నిర్వీర్యం చేసి నాణ్యమైన భోజనం పెట్టకుండా వారికి నాణ్యమైన విద్యను అందించకుండా చేస్తున్నారని విమర్శించారు. న్యాయ విద్య అభ్యసిస్తున్న ఇస్లావత్ కావ్యను అత్యాచారం చేసి హత్య చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ తరుపున ఆయన డిమాండ్ చేశారు.

వామ్మో .. ఆర్ఎంపి వైద్యులు..!

వచ్చిరాని వైద్యంతో ప్రాణాలతో చెలగాటం
ఉన్నతాధికారులు దాడులు చేసినా ఆగని దందాలు
తాండూరులో బట్టబయలైన ఆర్ఎంపి వైద్యుడల బాగోతం
7మంది ఆర్ఎంపి వైద్యులపై కేసులు

తాండూరు, నవంబరు 28, ప్రభాతవార్త : ఎలాంటి రోగాలకైనా.. నొప్పులకైనా.. ఇచ్చట మెరుగైన వైద్యం అందజేస్తామని కొందరు ఆర్ఎంపి వైద్యులు ప్రచారం చేసుకుంటూ పుట్టగోడుగుల్లా క్లీనిక్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. వైద్యం ముసుగులో అమాయక ప్రజలను వచ్చీరాని వైద్యం అందించి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఎక్కడ నొప్పి ఉందో అక్కడే మందు రాయాలి అనే నానుడి దోరణిని కొందరు ఆర్ఎంపి వైద్యులు తూచా తప్పకుండా పాటిస్తున్నట్లు తెసుస్తుంది. గెండె నొప్పి వస్తే గుండెకు.. కీళ్లనొప్పి ఉంటే కీళ్లకు.. కిడ్నీ నొప్పి ఉంటే కిడ్నీకి ఇంజక్షన్ ఇచ్చి నయం చేస్తామని, ఎలాంటి అర్హతలు లేని ఆర్ఎంపిలు వైద్యం అందిస్తున్నారు. దీంతో ప్రజలు బాధితులుగా మిగిలిపోతున్నారు. గత రెండు వారాల క్రితం వికారాబాద్ జిల్లా తాండూరులో యాలాల మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీబాయి మోకాళ్ళ నొప్పులతో బాదపడుతు.. తెలిసిన వాళ్లు చెప్పడంతో తాండూరు పట్టణంలోని షిఫా క్లీనిక్ నడిపిస్తున్న ఆర్ఎంపి వైద్యుడు ముఖీద్‌ను సంప్రదించగా.. ఆర్ఎంపి వైద్యుడు వృద్దురాలి కీళ్ళలోకి నేరుగా మూడు ఇంజక్షన్‌లను ఇవ్వడంతో ఆమె కాళ్లు చచ్చుబడిపోయింది. ఈ విషయంపై బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు జీవరాజ్, రవీంద్రయాదవ్‌లు పట్టణంలోని షిఫా క్లీనిక్‌ను సందర్శించి.. బాదితులతో పాటు ఆర్ఎంపి వైద్యుడిని విచారించారు. అన్ని అర్హతలు ఉన్న ఆర్థోపెడీషియన్ వైద్యులు చేయాల్సిన వైద్యాన్ని ఆర్ఎంపి వైద్యుడు చేయడం పట్ల వారు ఆశ్చర్య పోయారు. వెంటనే ఆసుపత్రిని సీజ్ చేసి వెళ్లిపోయారు. ఈ సమస్యపై బయట పడాలని ఆర్ఎంపి వైద్యులు నేతల చుట్టూ ప్రదక్షణలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

తాండూరులో సీజ్ చేస్తున్న ఆర్ఎంపీ క్లీనిక్

ఆయితే, ఇటీవల తాండూరులోని పలు ఆర్ఎంపి క్లీనిక్‌లను అధికారులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న 7మంది ఆర్ఎంపి వైద్యులపై ఫిర్యాదులు అందడంతో తాండూరు పట్టణ పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు. పాషా ఫస్ట్ ఏయిడ్ సెంటర్ నిర్వాహకులు ఇస్మాయిల్ పాష, ఫీపుల్స్ పస్ట్ ఏయిడ్ సెంటర్ నిర్వాహకులు మస్సూర్ షేక్, లక్ష్మణ్ రావు క్లీనిక్ నిర్వాహకులు గణపతిరావు, విజయ క్లీనిక్ నిర్వాహకులు ఎం.సాల్మాన్, యూసూఫ్ క్లీనిక్ నిర్వాహకులు ఎండీ మౌలానా, రక్షిత క్లీనిక్ నిర్వాహకులు సురేందర్‌రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన తాండూరులో తీవ్రచర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై అసోసియేషన్ ప్రతినిధులు ఆర్ఎంపిలపై నమోదైన కేసు వివరాలను బయటకు పొక్కనీయకుండా విశ్వప్రయత్నాలు చేశారు. ఈ కేసు వివరాలను బహిర్గతం చేయకుండా వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అర్హతలు లేకున్నా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటటమాడుతున్న ఆర్ఎంపి వైద్యుల ఆటలు కట్టించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు పూలే

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, నవంబరు 28 (ప్రభాతవార్త) : అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కొనియాడారు. మహాత్మా జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల జ్యోతిబాపూలే విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే దేశంలో కుల వివక్షకు వ్యతిరేఖంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని, ఆయన అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. లాంగ్రేజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని, ఆయన మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శులని, మహిళలకు విద్యను అందించే ప్రయత్నాల ద్వారా ప్రసిద్ధి చెందారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనాలో ప్రారంభించారని, ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని ఎమ్మెల్యే వివరించారు. పూలే దంపతులు స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మారని వారి ఆశయాల సాధనలో తాము కూడా ప్రయాణిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎ.సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పీఏసీఎస్ చైర్మన్ చిట్టెం దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎ.కృష్ణారెడ్డి, రఘు, బాల్‌రాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, సత్యం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహ్మా రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, కొత్తపేట ఉస్మాన్, నలమోని శ్రీధర్, లింగారెడ్డిగూడ అశోక్, రావుల పెంటయ్య, పసుల బుచ్చయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఫోర్త్ సిటీ ఏర్పాటుతో మహేశ్వరానికి మహర్దశ

రైతుల భూముల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ భరోసా : కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 28 ప్రభాతవార్త : ఫోర్త్ సిటీ ఏర్పాటుతో మహేశ్వరానికి మహర్దశ సంతరించనుందని మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం కందుకూరు మండల రైతులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 300ఫీట్ల రోడ్డుతో ఈ ప్రాంతం భూముల ధరలు పదిరేట్లు పెరిగి రైతులకు లాభం చేకూరుతుందని ఆయన వెల్లడించారు. మెట్రో, వాటర్ లైన్, పెద్ద రోడ్డు ద్వారానే వేస్తామని ఆయన వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చి రైతులందరికి సముచిత న్యాయం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మ, హెల్త్, ఎడ్యుకేషన్ హబ్, స్కిల్ యూనివర్సిటి ద్వారా కొత్త పట్టణంలో అంతర్జాతీయ సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ నెల 30వ తేదీన 100కోట్ల రూపాయలతో మహేశ్వరం నియోజకవర్గంలో

పలు అభివృద్ధి పనులకు జిల్లా ఇంచార్జీ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా పలు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు ఎవరూ ఆధైర్యపడొద్దని ఆయన సూచించారు. అనంతరం రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణానాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ జడ్పిటిసి జంగారెడ్డి, సీనియర్ నాయకులు వత్తుల రఘుపతి, మురళీదర్‌రెడ్డి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గళ్ల లాజర్, ఇజ్రాయిల్, మల్లేష్ యాదవ్, ఆవుల యాదయ్య, నందిగామ నరసింహ, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపండి

షాద్‌నగర్, నవంబరు 28 (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ గ్రామం, అలీసాబ్‌గూడ శివారులో సర్వే నెం.21లో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు 2-02 ఎకరాల భూమి, పాలిటెక్నిక్ కళాశాలకు 3 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నుండి సీఎస్ఆర్ ద్వారా నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని గురువారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. కళాశాలలకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం సంబంధిత జీవోలను జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించండి

ఆమనగల్లు, నవంబర్28, ప్రభాతవార్త: మాడ్గుల-ఆమనగల్లు రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోతున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని పలువురులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. రోడ్డు మధ్య నుండి 25 ఫీట్ల విస్తీర్ణంలో రోడ్డు అభివృద్ధి చేపడితే పలువురు పేదల ఇళ్ళు కోల్పోతున్నారని వీరికి న్యాయం చేయాలని వారు అభ్యర్థిస్తూ వినతిపత్రం అందజేశారు. గురువారం ఆమనగల్లుకు విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డిని కాంగ్రేస్ పార్టీ నేత అప్పం శ్రీను ఆధ్వర్యంలో పలువురులు కలుసుకున్నారు. ఈసంధర్భంగా వారు ఎమ్మెల్యేకు తమ సమస్యను వివరించారు. అభివృద్ధిలో మేమూ భాగస్వాములం అవుతామని, కానీ పలు పేదల ఇళ్ళు కోల్పోవడం బాధగా ఉందని వారు తెలిపారు.



ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన డిఎల్‌పిఓ

మధ్యాహ్నభోజనాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ

పాపన్నపేట, నవంబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను గురువారం డిఎల్‌పిఓ సురేష్‌బాబు పరిశీలించారు. పాఠశాలల పరిసరాలను, విద్యార్థుల తరగతి గదులు, వంటశాలలను డిఎల్‌పిఓ పరిశీలించారు. విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. భోజనం అందిస్తున్న తీరుపై డిఎల్‌పిఓ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటలు వండే సిబ్బంది విధిగా గౌసులు, మాస్కులు ధరించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యాదయ్యకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నయీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పాఠశాలలను పరిశీలించిన డీఈఓ వెంకటేశ్వర్లు

పాఠశాలను పరిశీలిస్తున్న డిఈఓ వెంకటేశ్వర్లు

సిర్గాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త: మండలంలోని నల్లవాగు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, టిటిడబ్ల్యుఆర్‌ఎస్ గురుకుల పాఠశాలలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఫుడ్ సేఫ్టీ కమిటీ బాధ్యులతో కలసి గురువారం పరిశీలించారు. పాఠశాలల పరిసరాలను, వాష్‌రూమ్‌లను, డార్మిటరీస్, కూరగాయల నిలువలను, బియ్యం నిలువలను క్షుణంగా పరిశీలించారు. మెనూ ప్రకారం, శుచీశుభ్రతతో విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. బియ్యం నిల్వలు గోడలకు తగిలి ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నేలపై ఏదేని ఎత్తుగా వేసి గాని, నేలపై తాడిపత్రి వేసి గాని దానిపై నిల్వ ఉంచాలని, ఫలితంగా బియ్యంకు తేమ తగలకుండా ఉంటుందని గుర్తుచేశారు. తేమ తగలక పోవడంతో తెల్లపురుగులు, లక్క పురుగుల, ఫంగస్‌ల నుంచి బియ్యంను కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫుడ్ కమిటీ సభ్యులు తహసీల్దార్ ఉమాశంకర్, ఎంపిడిఓ మల్లుర్ నాయక్, ఎంఈఓ నాగారం శ్రీనివాస్, పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, సిఆర్‌పిలు శైలజ, సంతోషి, శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవం

పావన్నపేట, నవంబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పావన్నపేటలో నిత్యం భక్తులచే పూజలు అందుకుంటున్న సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య భక్తులు హారతి, పుణ్యవచనం, గణపతిపూజ, క్షీరాభిషేకం, సత్యనారాయణస్వామి వ్రతం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబాకు పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. సాయంకాలం సంధ్యాహారతి అనంతరం బాబా ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్ఠించుకుని గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాములు, నిటలాక్షప్ప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

నిజాంపేట్, నవంబరు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపులే తెలంగణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను తహసీల్దార్ నాగజ్యోతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సేవలపై విద్యార్థులను తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఆర్ఐ జాన్సన్, ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

కీసర, నవంబరు 28, ప్రభాతవార్త: ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మాలల మహా పాదయాత్ర అక్టోబరు 25న భద్రాచలంలో ప్రారంభమై మేడ్చల్ జిల్లాలో గురువారం కీసర మండలానికి చేరుకోవడంతో మాలమహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుల పరశురాం ఆధ్వర్యంలో మండలంలోని మాల మహానాడు నాయకులు స్వాగతం పలికారు. కీసర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అశాస్త్రీయమైన రాజ్యాంగ విరుద్ధమైన వర్గీకరణ అంశాన్ని తీసుకురావద్దన్నారు. స్వార్థపూరితమైన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలమాదిగల మధ్య వైషమ్యాన్ని తీసుకురావద్దని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్‌రావు, యాద్గార్‌పల్లి మాజీ సర్పంచ్ అక్కపల్లి అర్జున్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, మహానాడు ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి బత్తుల అంజి, నాయకులు బాలక్రిష్ణ, గోరంటి క్రిష్ణ, బ్యాగరి సాయిలు, గోరంటి చంద్రయ్య, గోరంటి చింటూ, రాజేంద్రప్రసాద్, నాగరాజు, సాయిబాబా, వెంకటేశ్వ ర్‌రావు, దయార మధు, బాలస్వామి పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అక్రమాలపై ఫిర్యాదు

కీసర, నవంబరు 28, ప్రభాతవార్త: దమ్మాయిగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలకు సంబందించిన ఆరోపణలను తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్‌గౌడ్ మున్సిపల్ కమీషనర్ నాగమణి, టౌన్ ప్లానింగ్ విభాగం టిపిఓ అసిస్టెంట్లపై అగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, సిడిఎంఎ, విజిలెన్స్, ఎసిబి, ఎస్‌ఓటి వంటి శాఖలకు గురువారం ఫిర్యాదు చేశారు. యుఎల్‌సి, ఆర్‌ఆర్ యాక్టు కింద ఉన్న భూముల్లో భవన నిర్మాణాలకు నిబంధనలను అతిక్రమించి అనుమతులు మంజూరు చేస్తున్నారని ప్రభుత్వ స్థలాలకు ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు మార్చి అక్రమంగా భవననిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. భవననిర్మాణ అనుమతుల పేరుతో కోట్లు దండుకుంటున్నారని ఆరోపణలో దుర్గా ప్రసాద్‌గౌడ్ పేర్కొన్నారు.

డిఎస్పి కార్యాలయాన్ని సందర్శించిన ఐజి

వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: మల్టీ జోన్-2 ఐజీ వి.సత్యనారాయణ వికారాబాద్ డిఎస్పి కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి డిఎస్పి కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. పెండింగ్ కేసులకు సంబంధించి పూర్వపరాలను ఆరా తీశారు. ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి కేసుల పరిష్కారంలో సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ప్రజల శాంతి భద్రతల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉత్తమ ప్రతిభతో జిల్లాకు మంచి పేరు తేవాలి

సిద్ధిపేట రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త: చెకుముకి సైన్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచిపేరు తేవాలని డిఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో గురువారం లయన్స్ భవనంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెకుముకి ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు మొలుగు బాలరాజు, డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొ॥ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, అయోధ్యరెడ్డి, అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్, జెవివి ప్రతినిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారి పరిశోధనల ద్వారా సమాజానికి ఉపయోగ పడే ఆవిష్కరణలు చేయాలన్నారు. వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఈవో శ్రీనివాస్‌రెడ్డి

విజేతలు వీరే...

తెలుగు మీడియంలో చేర్యాల మండలం ఆకునూర్ ప్రథమస్థానం, దౌల్తాబాద్ బాలురు ద్వితీయస్థానం పొందారు. గవర్నమెంటు ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఇందిరానగర్ సిద్ధిపేట ఉన్నత పాఠశాల ప్రథమస్థానం, నంగునూర్ మండలం నర్మెట ఉన్నతపాఠశాల ద్వితీయస్థానంలో నిలిచింది. గురుకుల విభాగంలో ఇర్కోడు ప్రథమ స్థానం, చేర్యాల మండలం ముత్యాల ద్వితీయ స్థానంలో, ప్రైవేటు ఇంగ్లీష్‌మీడియంలో శ్రీవాణి స్కూల్ భారత్‌నగర్ ప్రథమస్థానం, నారాయణరావుపేట ద్వితీయస్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, జెవివి ఎంఈవో ప్రభుదాస్, ప్రధానకార్యదర్శి కనకరాజు, ప్రతినిధులు సదత్‌అలీ, రాజమౌళి, రామ చంద్రన్, బాలకిషన్, రామచంద్రం, ఎండి. అజీజ్, ప్రశాంత్, మహేందర్, రాజేందర్, ప్రవీణ్, తిరుపతి రెడ్డి, సిద్ధు, ఉపాధ్యాయసంఘ నాయకులు పాల్గొన్నారు.

మాలమహానాడు గ్రామ అధ్యక్షులుగా కొప్పుల పోచయ్య

కొల్చారం, నవంబరు 28 ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో గురువారం మాల మహానాడు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని యేసు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొప్పుల పోచయ్య, ఉపాధ్యక్షులుగా కొప్పుల విఠల్, సెక్రెటరీగా కొప్పుల యాదగిరి, జనరల్ సెక్రెటరీగా డి. కరుణాకర్, కె. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా బైండ్ల రాజు, కోశాధికారిగా డి. రవి, కొప్పుల నవీన్, డి. జాను, సభ్యులు కె. ప్రభుదాస్, డి, శంకరయ్య, డి. సురేష్, కొప్పుల యేసు రాజు, కె. దుర్గయ్య, ప్రసాద్, కొప్పుల శేఖర్, బైండ్ల ప్రశాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ఉచిత వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నర్సాపూర్ నవంబరు 28. ప్రభాతవార్త: నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వైఫర్ ఫార్మసీ కళాశాల అధ్వర్యంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సెంటీనీయల్ వైద్యశాల, బివిఆర్‌ఐటి కళాశాల, అమోర్ వైద్యశాల హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్లు, డాక్టర్ అచ్యుత్, డాక్టర్ యశస్వి, డాక్టర్ హరీష్ కుమార్‌లు పాల్గొని గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు ఈ ఉచిత వైద్య శిబిరంకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు

కొమురవెల్లి, నవంబరు 28, ప్రభాతవార్త: వేములవాడ కార్యనిర్వాహణాధికారి వినోద్‌రెడ్డి గురువారం మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వినోద్‌రెడ్డికి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రములు, స్వామివారి ప్రసాదం అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు సురేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజ్యం, అర్చకులు తదితరులు ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన

కెజిబివి పాఠశాల ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేస్తున్న ఉపాధ్యాయులు

అల్లాదుర్గం, నవంబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ, ఆర్బన్ రెసిడెన్షియల్‌లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి స్రవంతి మాట్లాడుతూ తమ సమస్యల సాధన కొరకు ఉపాధ్యాయులంతా ఏకమై నిరసనలు వ్యక్తం చేస్తూ సమస్యలను సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వం తమ నిరసనలకు స్పందించడం లేదని విచారం వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఆందోళనలను తీవ్ర తరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ స్రవంతి, ఉపాధ్యాయులు సునీత, ప్రతిభ, వాణి, అమృత, ఫరీదా బేగం, స్వరూప, ప్రశాంతి, షాహిన్‌బేగం, నాగలక్ష్మి, నాగమణి, భాగ్యరేఖ, సౌమ్య, సరళ కుమారి, స్వాతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే రైతుబంధు డబ్బులు జమ

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, నవంబరు 28, ప్రభాతవార్త: ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా రైతు బంధు పథకాన్ని అమలు చేయబోతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పథకం రూపకల్పన తుది దశకు చేరుకుందని, త్వరలోనే రైతు భరోసా పథకం క్రింద ఎకరానికి రూ.7500 చొప్పున డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతు బంధు డబ్బులు గుట్టలు, రోడ్లు, కొండలకు కూడా డబ్బులు జమ చేశారని, అలాంటి తప్పులు జరగకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిధుల దుర్వినియోగం కాకుండా పక్కా పారదర్శకంగా పథకంను అమలు చేసేందుకు పగడ్బంధీ కసరత్తు చేపట్టిందని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డేన్స్‌లో గురువారం టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా, సూదిని రాంరెడ్డి, డీసీసీ కార్యదర్శి గూడూరి శ్రీనివాస్‌రెడ్డి, బిచ్యనాయక్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రైతు పక్షపాతిగా ఆదర్శవంతమైన పాలన సాగిస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా 18వేల కోట్ల నిధులతో ఏకకాలంలో రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేసి ఘనమైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు.

ఆమనగల్లులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

1000 స్పింక్లర్లు మంజూరు...

ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు 1000 స్పింక్లర్టు మంజూరయ్యాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. రూ. 7500 చెల్లించి సబ్సీడీపై స్పింక్లర్లు పొందవచ్చని ఆయన వివరించారు. స్పింక్లర్ల వినియోగంతో నీటిని దుర్వినియోగం చేసుకోకుండా పొదుపుగా వాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షుడు తెలగమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, హన్మనాయక్, ఎంఏ ఖలీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, వస్పుల శ్రీకాంత్, మెకానిక్‌బాబా, చేగూరి వెంకటేశ్, అలీమ్, కృష్ణానాయక్, వాటర్‌బాబా, గాజుల సురేష్, అప్పం శ్రీను, ఫరీద్, సహీం, రహీమ్, శేఖర్‌గౌడ్, విజయ్, యాదయ్య, మల్లేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్



భద్రకాళి సమేత వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల

కొల్చారం, నవంబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్ర దేవాలయంలో గురువారం మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి మహేష్ కుమార్ వేద మంత్రోచ్చరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ గుప్తను కొల్చారం గ్రామస్థులు జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్), కరెంటు రాజా గౌడ్, ఎండుగుల కృష్ణలతో పాటు కొల్చారం ఆర్య వైశ్య సంఘ సభ్యులు చంద్రపాల్ గుప్తను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ గుప్త మాట్లాడుతూ కొల్చారం గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్ర ఆలయానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయలను అందజేస్తానని అన్నారు. స్వామివారి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాగల్ల వీరయ్య, జూలకంటి సంగమేశ్వర్, ముత్యం ప్రవీణ్ కుమార్, ముత్యం శ్రీనివాస్, ర్యాగల్ల ఆనంద్, జూలకంటి సంగమేశ్వర్, మహేష్ పంతులు, బొజ్జ వెంకటరమణ, ముత్యం రఘు, ఆరుగొండ అశోక్, ర్యాగల్ల ప్రేమ్, ర్యాగల్ల శ్రీనివాస్, కరెంటు రాజా గౌడ్, ఎండుగుల కృష్ణ, కమ్మరి దశరథ్, ర్యాగల్ల రితిన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

ఘనంగా జ్ఞానేశ్వర్ మహారాజ్ పుణ్యతిథి

నాగల్‌గిద్ద, నవంబరు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో గురువారం సంత్ శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ పుణ్యతిథిని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పుణ్యతిథిని పురస్కరించుకుని వారికి భజన మండలి ఆధ్వర్యంలో భజనలతో పాటు కీర్తన కార్యక్రమం నిర్వహించారు. జ్ఞానేశ్వర్ మహారాజ్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే

సిర్గాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని గౌడ్గామ్ గ్రామానికి చెందిన పీరప్ప అనారోగ్యానికి గురి అయినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బాధితుడు పీరప్ప మెరుగైన వైద్యచికిత్స అందుకునేందుకు 3వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం అందచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు లక్ష్మీ బాయి రవీందర్‌నాయక్, మాజీ సర్పంచ్ రాజు, టిఆర్‌ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, బిసి సంఘం తాలుకా యువత అధ్యక్షులు దత్తు కురుమ, నాయకులు బసవరాజ్, రామచందర్‌లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయంచేసి ఆదుకోండి

సిర్గాపూర్, నవంబరు 28, ప్రభతవార్త: నిరుపేద కుటుంబంపై విధి వక్ర చూపు చూస్తోంది. మూడుపూటలా మూడువేళ్లు నోట్లో వేసుకునే స్థితిలో లేని ఆ కుటుంబంపై విధి చిన్నచూపు చూసింది. మండలానికి చెందిన శ్రీలత, మల్లికార్జున్ దంపతుల కుమారుడు ఆద్విత బోయిని ఇటీవల బ్లడ్‌క్యాన్సర్ వ్యాధికి గురికావడంతో గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో అతికష్టం మీద చేర్పించి చికిత్స అందిస్తున్నారు. చిన్నారికి బ్లడ్ క్యాన్సర్ అని వైద్యులు తెలుపడంతో బాలుడికి వైద్యం అందించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో, చికిత్స చేయించకుండా ఉండిపోలేక ఆ కుటుంబం పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. వైద్యం నిమిత్తం 30 లక్షల వరకు ఖర్చవుతుందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయని, వైద్యం అందించేందుకు క్లౌడ్ ఫండింగ్‌కు దాతలు తమవంతు సహకరించాలని వినతి చేశారు. దాతలు బోయిని మల్లికార్జున్ ఫోన్‌పే 9866268542కు ఆర్థిక సహాయం అందించాలని బాలుడి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. జిల్లా దాతలు తమ వంతు ఆర్థిక సహాయం చేస్తారని ఆశిద్దాం.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందచేత

కొల్చారం, నవంబరు 28, ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన పుల్లబోయిన కమలమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.33 వేల చెక్కును గురువారం అదే గ్రామానికి చెందిన పుల్లబోయిన దుర్గేష్ అందజేశారు. ఈ సందర్భంగా పుల్లబోయిన దుర్గేష్ మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన పుల్లబోయిన కమలమ్మకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు కావడం జరిగిందని, చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలకు స్టేషనరీ వస్తువుల పంపిణీ

వెల్దుర్తి, నవంబరు 28, ప్రభాతవార్త: జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని స్టేషన్ మాసాయిపేట ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ మాసాయపేట మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, స్టేషనరీ వస్తువులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కుచిపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందచేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరుపున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రతినిధులు కుచిపూడి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, మాజీ ఎంపిటిసి స్టేషన్ శ్రీనివాస్, రక్ష ఏఎస్‌వో చరణ్ కుమార్, సిబ్బంది శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ వీణ, వాలంటీర్ పోచాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో శనివారం లయన్స్‌క్లబ్, వికారాబాద్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వికారాబాద్ క్లబ్ అధ్యక్షులు జి.నర్సిములు తెలిపారు. ఈ విషయమై గురువారం వికారాబాద్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ పరిధిలో మహావీర్ మెడికల్ కళాశాల, శ్రీ సాయి డెంటల్ కళాశాల వైద్యుల సౌజన్యంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ ప్రాంతంలో గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలు ఎక్కువగా ఉన్నందున, వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, వారి ఫోన్‌కు హెల్త్ ప్రొఫైల్ పంపేవిధంగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. నిరుపేద, మధ్యతరగతి వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అసెంబ్లీ

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న బండనుగూడ గ్రామస్తులు

మద్దూరు రోడ్డుకు గ్రీన్ సిగ్నల్

గ్రామస్తులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ

నందిగామ నవంబర్ 28 ప్రభాతవార్త ఎన్నో ఏళ్లుగాఎదురు చూస్తున్న బండోనిగూడ నుండి మద్దూరు వెళ్లే రహదారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య తెలిపారు. గతంలో రహదారి బాగు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చిన బిఆర్ఎస్ సర్కార్ శిలాఫలకం వేసి చేతులు దులుపు కుందని ఆరోపించారు. బండోనిగూడ పసులపాండు ఇంటి నుండి మద్దూరు సరిహద్దు వరకు రోడ్డు వేయాలని గురువారం బండోనుగూడ గ్రామస్తులు, రైతులు కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తూ మొరపెట్టుకున్నారు. వర్షాకాలం వస్తే రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, రహదారి నిర్మిస్తే చుట్టూరా గ్రామాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గోడు వినిపించారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సిసి రోడ్ వేయిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో రాజు, యాదయ్య, జట్ట శ్రీశైలం, బండ శ్రీశైలం, పసుల పాండు, ఆంజనేయులు, టీచర్ పాండు, జనార్దన్, రత్నం తదితరులు ఉన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు అభినందనీయం ఎస్ఐ

రాములును సన్మానించిన ఎస్ఐ గోపాలకృష్ణ

నందిగామ నవంబర్ 28 ప్రభాతవార్త దేశం నాకేమిచ్చిందని కాదు.. దేశానికి నేనేం చేశాను అన్నదే ముఖ్యం. అక్షరం నేర్వకున్న.. హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికై సేవలో ఔరా అనిపించుకున్నాడు జాంగారి రాములు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అంటారు. ఫ్రెండ్లీ పోలీసులకు అత్యంత సన్నిహితునిగా మెలుగుతూ భద్రతలో తన వంతు ఉడుత భక్తిగా సేవలు అందిస్తూ అటు పోలీసుల చేత, ఇటు గ్రామస్తుల చేత ప్రశంసలు అందుకుంటున్నారు. నందిగామ మండల కేంద్రానికి చెందిన హైస్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ జాంగారి రాములు గ్రామ శివారులో ఉన్న పోచమ్మ గుడి వద్ద రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సమాజానికి, యువతకు ఆదర్శమయ్యారని, యువత సమాజ వికాసంలో భాగస్వాములు కావాలని నందిగామ ఎస్ఐ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. తన సొంత ఖర్చులతో గుడికి భద్రత గా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన రాములను అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ధర్మయ్య, తుప్పుడు కిష్టయ్య, కోడిచర్ల నర్సింలు, శివగల్ల యాదయ్య, ఎర్రగారి కృష్ణ తదితరులు ఉన్నారు.

సేవా దివస్‌లో భాగంగా సిమెంటు, ఇటుక అందజేత

తలకొండపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త అందరికి జైశ్రీరామ్ గట్టు ఇప్పలపల్లి గ్రామం శివాజీ శాఖ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం శాఖ ఆధారంగా జరిగే సేవా దివస్ లో భాగంగా గ్రామానికి ఏదో ఒక మంచి పని చేయాలనే ఉద్దేశంతో గురువారం సేవా బస్తీని సందర్శించడం జరిగింది. పెంటమళ్ళ మహే ష్ అనే కార్యకర్తకు సరైన ఇల్లు లేకపోవడం వల్ల స్వయం సేవకులు అందరూ కలిసి డబ్బులు వేసుకొని రూపాయలు 20,000(ఇరవై వేల రూపాయలు) సిమెంటు, ఇటుకను వేయించడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న వారు జనుకుంట్ల భాస్కర్. కళ్యాణ్ కర్ సాయి రాం. దేరంగుల ప్రవీణ్. కళ్యాణ్ కర్ అరుణ్. నరేష్. శివ. గణేష్. అరవిందు ఉన్నారు.

కడ్తాలలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

కడ్తాల్, నవంబర్ 28, ప్రభాతవార్త: కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో కాంటేకార్ మాధవి మనోహర్ దంపతుల ఆధ్వర్యంలో వారి కుమారుడు శంతన్ కన్నె స్వామి ఏర్పాటుచేసిన మహా పడిపూజ కార్యక్రమానికి స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గురుస్వాములు మల్లారెడ్డి, విజయ్, రాజు, మహేష్, సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో వేదమంత్రాలచే గణపతి పూజ, అయ్యప్ప స్వామి అభిషేకం మరియు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో, భజన సంకీర్తనలతో పూజా ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించిన శంతన్ మరియు స్వాములను మాజీ సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు మరియు నాయకులు తిరుమలేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బిటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

బొంరాస్‌పేట్, నవంబర్ 28, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో నూతన బిటీ రోడ్డు మంజూరైంది. బొంరాస్ పేట్ మండలం మెట్లకుంట గ్రామంకు రాతనంగా మంజూరైనా రూ.4.80 కోట్లతో బిటీ రోడ్డు విస్తరణ పనులను జిల్లా గ్రంథాలయ చెర్మన్ రాజేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిములు గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ శంకుస్థాపన చేశారు. 163 వ జాతీయ రహదారి బుర్రితాండ నుండి మెట్లకుంట మీదుగా బొంరాస్ పేట్ మండల కేంద్రం వరకు రోడ్డు విస్తరణ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో రూ4.20 కోట్లు సిఆర్ఆర్ నిధులు. 60 లక్షలు ఎస్డిఆర్ నిధులు రోడ్డు విస్తరణ 12 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ అభివృద్ధిలో కాంగ్రెస్ నాయకుల నిరంతర సేవా దృక్పథం

మరమ్మత్తులు చేయిస్తున్న నాయకులు

కొత్తూర్, నవంబర్ 28, ప్రభాతవార్త : అంగన్‌వాడీ సెంటర్ బాత్‌రూంలకు మరమ్మత్తులు కాంగ్రెస్ నాయకుల సహకారం కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సి వాడ అంగన్‌వాడి సెంటర్‌కి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్‌గౌడ్ తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. కొత్తూర్ ఎస్సి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు బాతురూం సమస్యలు ఉన్నాయని తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి స్థానిక కాంగ్రెస్ పార్టీ నేత సురేందర్ సహకారతో బాత్‌రూమ్‌లకు మరమ్మతులు చేయించారు. ఈసందర్భంగా సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ....విద్యార్థుల సంక్షేమం కోసం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. బాత్‌రూమ్ సమస్యను పరిష్కరించడం ద్వారా అంగన్‌వాడీ విద్యార్థులు ఇబ్బందులు లేకుండా చదువుకునే పరిస్థితి కల్పించామన్నారు. ఈ చర్యకు అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు కర్రోళ్ల సురేందర్, జండగూడెం సుదర్శన్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు చింతసాయి తేజేశ్వర్ తదితరులు ఉన్నారు.

తలకొండపల్లిలో పూలేకు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

పూలేకు నివాళులర్పిస్తున్న బర్క కృష్ణయాదవ్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

తలకొండపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనం ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .అనంతరం నాయకులు మాట్లాడుతూ ,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారే జ్యోతి రావు పూలే గురువు గా ప్రకటికున్నారంటే పూలే గొప్పతనాన్ని మాటల్లో చెప్పలేనిది అన్నారు. సామాజిక తత్వవేత్త మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రధాన ధాత గా నిలిచిన ఆ మహనీయుడు. మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుగంటి గణేష్, పోతుగంటి మల్లేష్, బీజేవైఎం నాయకుడు మహేష్, మత్స్యకారుల మండల అధ్యక్షుడు బోల యాదగిరి, టిఆర్ఎస్ నాయకులు కుమార్, కటికల పాండు, నూకం నరేష్, డాక్టర్ రవి, డాక్టర్ రమేష్ ,సజ్జు భాష ప్రహ్లాద్ మహేష్, సురేష్, నారాయణ, వాసు, శ్రీశైలం గణేష్, రాజు, జగన్ పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త : జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఆయా సంఘాల నాయకులు అన్నారు. గురువారం జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయాదవ్, నాయకులు తమ్మలి రవీందర్, వెంకట్‌యాదవ్, రాపోలు నర్సింలు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు మంగలి సత్యం, రమేష్‌యాదవ్, లింగం, మాసయ్య, వెంకటేష్‌గౌడ్, నర్సింలు, యాదయ్య, ఆనందం, కిరణ్, చందు, గడ్డం చంద్రయ్య తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

జిల్లెడు చౌదరిగూడలో..

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 28,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాలలో గురువారం మహాత్మ జ్యతీబాపూలే వర్ధంతిని ఘనగం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీపి నరేష్, పిడి ప్రవీన్‌కుమార్, డీడబ్ల్యు శేఖర్, రామస్వామి, నాగేశ్వర్‌రావు, శ్రీశైలం, అశ్విని, ఇందిరా, అనుష కవిత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజి వైస్ చైర్మన్ వెంకటేష్, కొండి యాదయ్య, బాబురావు, మాణెయ్య, నర్సింహులు, నరేష్, అజ్మిరి, ఇస్మాల్, మల్లేష్, రామ్‌చరన్, జబ్బార్, జాని, అసీప్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసరలో..

కీసర, నవంబరు28, ప్రభాతవార్తః

మహత్మ జ్యోతి రావు పూలే సేవలు మరువలేనివని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయంలో బిసి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ముత్యం వెంకన్నగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 134వ వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఈ లింగయ్య, ఎలక్ట్రికల్ ఉద్యోగులు మల్లేష్, రాంప్రదీప్ లక్ష్మీ, దయానంద్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ చిట్టిగిద్ద గ్రామ కమిటీ ఎన్నిక

నవాబుపేట నవంబర్ 28,ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ చిట్టిగిద్ద గ్రామ కమిటీని బుధవారం రాత్రి ఎన్నుకున్నట్లు జిల్లా కో ఇంచార్జీ గుట్టకింది రవికు మార్‌మాదిగ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా డి సందిప్‌కుమార్‌మాదిగ, ఉపాధ్యక్షునిగా తరుణ్‌కుమార్‌మాదిగ, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్‌మాదిగ, కార్యదర్శులుగా ప్రశాంత్‌కుమార్‌మా దిగ, ఆటుగళ్ళ నవీన్‌కుమార్‌మాదిగా, కోశాధికారి ఆటుగళ్ళ నర్సింలుమాదిగ, ప్రచార కార్యదర్శులు బక్కని విజయ్‌కుమార్‌మాదిగ, ఆటుగాళ్ళ కిషోర్‌మాదిగ, సలహాదారుతుగా దయానంద్‌మాదిగ, రాజుమాదిగ, శేఖర్‌మాదిగ, నర్శింలు మాదిగను ఎన్నుకున్నారు.

కాంట్రాక్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ రూరల్, నవంబర్ 28, (ప్రభాతవార్త): షాద్ నగర్ పట్టణంలోని ఓల్డ్ హైవే రోడ్డు విస్తరణ పనులను త్వరగా చేపట్టిన ప్రముఖ కాంట్రాక్టర్ మోహన్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాద పూర్వకంగా సన్మానించారు. అనుకున్న సమయం ప్రకారం రోడ్డును నాణ్య తగా నిర్మించడంతో పాటు ప్రజలు కోరిన విధంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం ప్రజలకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంట్రాక్టర్ మోహన్ రెడ్డిని పిలిచి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు సహితం మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, రఘు, జగదీశ్వరప్ప, కేకే కృష్ణ, జితేందర్ రెడ్డి, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు

షాద్ నగర్ రూరల్, నవంబర్ 28, (ప్రభాతవార్త): మొగిలిగిద్ద గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా కన్నుల పండుగలా ఉందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ అన్నారు. గురువారం ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా మూడవరోజు ధ్వజస్తంభం ఏర్పాటు తదితర ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు హాజరయ్యారు. మధురాపురం మాజీ ఎంపిటిసి బారువ కుమార్ రెడ్డి పట్టణ యువ నాయకుడు మధు, తెలంగాణ ఉద్యమకారుడు ఆదిత్య రెడ్డి తదితరులు ఆలయాన్ని సందర్శించారు. గ్రామంలో ఐక్యమత్యంగా ఆలయ నిర్మాణం చేసుకొని దాతల సహకారంతో ఎంతో గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని వారు అన్నారు. అదేవిధంగా ప్రముఖ వేద పండితులు రాజు శర్మ నేతృత్వంలో జరుగుతున్న పూజా విధానాలు ఎంతో ఆకట్టు కున్నాయని వారు కొనియాడారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట అనంతరం తొలిసారి జర్నలిస్టు కేపీ భార్గవ్ కుమార్ రెడ్డి మధు తదితరులు మొదటి దర్శనం చేసుకోవడం తమ పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ నిర్వహకులు అనుమారీ వెంకటయ్య, కక్కునూరి వెంకటేష్ గుప్తా, యువ నాయకులు గుట్ట రాజు మిత్ర బృందం సన్మానించారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

-మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్

దౌల్తాబాద్, నవంబర్ 28 ప్రభాతవార్త; కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప అమలు చేసినవి ఎమి లేవని, ప్రభుత్వం మాటలు తప్ప చేతలలో చూపడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కీసర, నవంబరు28, ప్రభాతవార్తః విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలని దమ్మాయిగూడ మున్సిపల్ నాగమణి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని చీర్యాల, తిమ్మాయిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ విద్యార్థులకు వారం రోజుల పాటు కేటాయించిన మెనూ ప్రకారం వండి పెట్టాలన్నారు. విద్యార్థులకు వండే బోజనం నాణ్యత లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణగౌడ్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీ వర్గీకరణతో మాల, మాదిగల మధ్య వైషమ్యాలు

-వర్గీకరణ అశాస్త్రీయం: సుధాకర్

ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త: మాలలపై కొందరు చేస్తున్న అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. ఎస్‌సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన మాలమహానాడు పాదయాత్ర గురువారం ఘట్‌కేసర్‌కు చేరుకుంది. స్థానిక మాలమహానాడు నాయకులు రైల్వేగేటు వద్ద యాత్రకు స్వాగతం పలికారు. జాతీయ ప్రధానకార్యదర్శి బైరి రమేశ్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్‌లకు సన్మానం చేసి పాదయాత్ర చేస్తున్న నాయకులకు స్వాగతం పలుకగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కమిటీ అధ్యక్షులు చిప్పల నర్సింగ్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుధాకర్ మాట్లాడుతూ ఎస్‌సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పు నేపథ్యంలో అక్టోబర్ 25న భద్రాచలంలో చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ వరకు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు 38 రోజుల పాటు మాలల మహాపాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 29న ఉప్పల్, హబ్సీగూడ, తార్నాక, మెట్టుగూడల మీదుగా సికింద్రాబాద్ పరేడ్ మైదానం వరకు పాదయాత్ర ముగుస్తుందని, డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కమిటీ అధ్యక్షులు చిప్పల నర్సింగ్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికాంత్, జిల్లా కన్వీనర్ గుజ్జల పరశురాం, జిల్లా ఉపాధ్యక్షులు పడిగం అంజనేయులు, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు ఎజ్జల రఘు, ఉమ్మడి మండల అధ్యక్షులు గనుమల మల్లేశ్, ప్రధానకార్యదర్శి గుమ్మడి మురళీమోహన్, ఘట్‌కేసర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, కౌన్సిలర్ మేకల పద్మారావు, నాయకులు పర్నాటి ఆనంద్, గడ్డం అశోక్, పడిగం వీరేశం, ఎజ్జల కిరణ్, రాజశేఖర్, బద్దం కుమార్, మేకల నర్సింగ్‌రావు, ఎజ్జల శ్రీనివాస్, గడ్డం మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

ఎంపీడీవో రామకృష్ణ నాయక్

కుల్కచర్ల, నవంబర్ 28, ప్రభాతవార్త ః విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించాలని ఎంపీడీఓ రామకృష్ణ నాయక్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికరమైన ఆహార పదార్థాలను సక్రమంగా అందించాలని సూచించారు. కాంట్రాక్టర్లు సరఫరా చేసే గుడ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, నాసిరకమైన గుడ్లు వచ్చినప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో సూచిక ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, మంచినీటి సౌకర్యం ఉండాలని విద్యార్థుల టాయిలెట్స్ విషయంలో ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు ప్రభుత్వ ప్రోత్సాహకరంగా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, సహాయకురాలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ప్లేట్ల పంపిణీ

కుల్కచర్ల, నవంబర్ 28, ప్రభాతవార్త ః విద్యార్థులకు చేయూత అందించడం సంతోషంగా ఉందని హెడ్ కానిస్టేబుల్ మాలే రామచంద్రయ్య గౌడ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య గౌడ్ కుమారుడు నాగవర్షిత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పసుల మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా వంతుగా విద్యార్థులకు సహాయం అందించడానికి ముందుంటామని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానానికి చేరుకుని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పాండురంగయ్య, పాఠశాల చైర్మన్ సుధా రాములు, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహముద్, మాజీ సర్పంచ్ నరసింహులు, రఘు గౌడ్, జి ఆనంద్, కే రాంజీ, శంకర్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాములు, బాల చంద్రయ్య, బాలయ్య, మల్లయ్య ,కిష్టయ్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సు కు బయలుదేరిన ముజాహిద్పూర్ రైతులు

కుల్కచర్ల, నవంబర్ 28, ప్రభాతవార్త ః ఈనెల 28, 29, 30వ తేదీలలో మహబూబ్‌నగర్ లో జరుగు రాష్ట్రస్థాయి రైతు మేళ, రైతు సదస్సు ం రైతులు ఉపయోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం, ముజాహిద్పూర్ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో రైతులు మహబూబ్‌నగర్‌కు బయలుదేరి వెళ్లారు. కుల్కచర్ల మండల పరిషత్ ఆఫీస్, ముజాహిద్పూర్ గ్రామపంచాయతీ నుంచి రెండు బస్సులలో కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ దేశ్ముక్ చంద్రభూపాల్ రావ్, పార్టీ సీనియర్ నాయకులు బోయిని కృష్ణయ్య, సోమలింగం, అంబాదాస్, షర్ఫుద్దీన్, టి ఆర్ ఆర్ సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ భాస్కర్, శివ కుమార్, గుండ బాలకృష్ణయ్య, తలారి నరసింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్

పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ యండి.రియాజ్ అన్నారు. గురువారం మహమూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతుల పండుగకు పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాల రైతులు, పార్టీ శ్రేణులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా యండి.రియాజ్ మాట్లాడుతూ పంట పెట్టుబడుల కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫి చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌దేనని అన్నారు. అహర్నిషలు రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తోన్న ప్రభుత్వం కాంగ్రెస్సేనని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారేంటీ లను అమలు చేస్తు తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, సిఎం రేవంత్‌రెడ్డి రైతుబాంధవుడని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఏడిఏ రుద్రమూర్తి, మాజీ కోఆప్షన్ సభ్యులు నసీర్, మాజీ సర్పంచ్‌లు కిషన్‌రావు, ఎర్రబాలప్ప, బుద్దారం వెంకటయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎక్బాల్, పెద్దేముల్, మంబాపూర్, కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్షులు డివై నర్సిములు, మైపూస్, నారాయణ, కే.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓమహిళ అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

విద్యుత్ లైన్లు తొలగించి రైతులను ఇబ్బందులు పెట్టొదు

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిగె గజేందర్‌గౌడ్

షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త : దేవాదాయ భూముల నుండి విద్యుత్ లైన్‌ల తొలగింపు పేరుతో రైతులను వేధించవద్దని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. ఆయన గురువారం షాబాద్ మండలం ఎర్రోనిగూడ గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీతారాంపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సీతారామచంద్రస్వామి దేవాదాయ భూములను ఆనుకుని పట్టా భూముల్లో వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న పోతుగల్, లక్ష్మరావుగూడ, ఎర్రోనిగూడ, మల్లారెడ్డిగూడ, గోపిగడ్డ, పోలారం తదితర గ్రామాల్లోని రైతులను విద్యుత్ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. దేవాదాయ భూముల్లో నుంచి విద్యుత్ లైన్‌లను డీటీఆర్‌లను తొలగిస్తే వెంటనే వాటిని పట్టా భూముల్లో రైతులకు అనుకూలంగా అమార్చి సేద్యం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా సహకార్యదర్శి సత్యనారాయణరెడ్డి, షాబాద్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అయూబ్, మండల బి.కె.ఎస్ అధ్యక్షులు యాదవరెడ్డి, వీరేశం, సత్యంగౌడ్, గ్రామ రైతులు ఉన్నారు.

సమగ్రసర్వే వివరాల నమోదును పరిశీలించిన జడ్పీసీఈవో

షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కంప్యూటర్ నమోదును షాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి లబ్దిదారు వివరాలను సవివరంగా నమోదు చేయాలని, తప్పులు లేకుండా చూసుకోవాలని ఆపరేటర్లకు సూచించారు. నమోదు ప్రక్రియను ఈనెల 30 లోగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఆపర్ణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పార్టీకి పనిచేసిన వారికి గుర్తింపు శుభ పరిణామం

కాంగ్రెస్ యువ నాయకులు దిలీప్, అర్జున్ లక్ష్మణ్

మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, నవంబరు 28 (ప్రభాతవార్త) : క్రమశిక్షణతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి నామినేటెడ్ పదవులు రావడం శుభ పరిణామమని కాంగ్రెస్ యువ నాయకులు దిలీప్, అర్జున్ లక్ష్మణ్‌లు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, భాస్కర్‌గౌడ్, మల్లేష్‌లను వారు శాలువాలతో సన్మానించారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఎంపిక చేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సమన్వయ కమిటీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందరన రెడ్డి, శివశంకర్ గౌడ్, అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి, మన ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని, అదేవిధంగా ఎమ్మెల్యే శంకర్, రైతులకు చేదోడు వాదోడుగా ఉండాలని వారు తెలిపారు.

ఏఎంపీ డైరెక్టర్‌కు సన్మానం

షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన అప్పారెడ్డిగూడ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సి.మల్లేష్‌ను వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, నాయకులు జాంగారి రవి, కావలి జగన్, మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, కావలి యాదయ్య, శివరా ములు, సురేష్ గౌడ్, రమేష్ నాయక్, సంధీప్ పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం

షాద్‌నగర్ నియోజకవర్గంలో లంబాడీ హక్కుల పోరాట సమితి నూతన కమిటీని నియమించినట్లు రాంబల్ నాయక్ తెలిపారు. ఎల్‌హెచ్‌పీఎస్ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యక్షులుగా సుధాకర్ నాయక్, బీక్‌నాథ్ నాయక్, ప్రధాన కార్యదర్శులుగా మోహన్ నాయక్, రాము నాయక్, కోశాధికారిగా సీతారాం నాయక్, కార్యదర్శిగా మోతిలాల్ నాయక్, సలహాదారులుగా చందర్ నాయక్, సభావత్ లక్ష్మణ్ నాయక్‌లను నియమించినట్లు తెలిపారు. కొత్తూరు మండల అధ్యక్షుడిగా బాబురాజ్ నాయక్, నందిగామ మండల అధ్యక్షుడిగా మెగావత్ రాము నాయక్, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడిగా సంతోష్ నాయక్, కొందుర్గు మండల అధ్యక్షుడిగా కేతావత్ గోపాల్ నాయక్, చౌదరిగూడ మండల అధ్యక్షుడిగా ముడావత్ రవి నాయక్, కేశంపేట మండల అధ్యక్షుడిగా జర్పుల రాజు నాయక్, షాద్‌నగర్ అధ్యక్షులుగా శివాజీ నాయక్, చందర్ నాయక్‌లను నియమిస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

దుద్యాల్, నవంబర్ 28, ప్రభాతవార్త: దుద్యాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హరిజనవాడ యందు మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ కిషన్‌నాయక్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన వంటకాలలో నాణ్యత పాటించాలన్నారు. వంటగది, పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. భోజన సామాగ్రి, పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. బియ్యం స్టాక్ రిజిష్టర్ ను ఆయన పరిశీలించారు. మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి కిషన్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్‌బాబు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రసాద్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం

మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 28, ప్రభాతవార్త ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సిపిఐ కార్య దర్శి డిజి సాయిలుగౌడ్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పోటు ప్రసాద్ అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని డిజి సాయిలుగౌడ్ పేర్కొ న్నారు. మేడ్చల్ జిల్లా పార్టీ తరపున ఆయన సంతాపాన్ని తెలియజేశారు. సిపిఐ పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించారని ఆయన అందించిన సేవలు మరువలేనివని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు.

సాటిలేని నిబద్ధతకు నిదర్శనం స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్

భారత్‌లో అతిపెద్ద స్టాండెలోన్ రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అయిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ దాదాపు 100 శాఖలు, 76000 మంది కిపైగా ఏజెంట్లు, 8.17 లక్షల మందికి కవరేజీ 1350 మందికి ఉద్యోగులతో ఏపి మరియు తెలంగాణలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మండల విద్యా వనరుల కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న వర్కర్లు

యాచారం,నవంబర్ 28, ప్రభాతవార్త : యాచారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్, పి బ్రహ్మయ్య హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థుల కు ఇచ్చే నేల చార్జీలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారాని,దీంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారు తెచ్చిన అప్పులు వడ్డీ కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో చేసిన వాటికే బిల్లులు రాలేదు పైగా రాగి జావా పోయాలి బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. బిల్లులు విడుదల చేయకుండా వంట వండటం ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లింపు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని. పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదు ఆరోపించారు. కార్మికులకు జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని కార్మికులకు వ ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డిమాండ్స్ చేస్తూ,పెరిగిన ధరల కనుగుణంగా విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెంచాలి. పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ 10,000వేతనం అమలు చేయాలి.ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి. అవసరమైన గ్యాస్ను సరఫరా చేయాలి గుర్తింపు కార్డు ప్రభుత్వమే ఇవ్వాలి,కాటన్ బట్టలు యూనిఫామ్ ఇవ్వాలి, సామాజిక భద్రత కల్పించాలి. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్ర లాంటివి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు. ప్రమద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ఏలాంటి షరతు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలి.

పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా బిల్లులు జీతాలు చెల్లించాలి

ఈ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే జంగయ్య, యూనియన్ మండల కార్యదర్శి డి పద్మ, సుజాత, కళమ్మ, అంశమ్మ నరసమ్మ, లక్ష్మమ్మ, కొమరమ్మ, కృష్ణ వేణి, లక్ష్మమ్మ, పార్వతమ్మ, చంద్రకళ, సాలమ్మ కార్మికులు పాల్గొన్నారు.

పుస్తె మెట్టెలు బహూకరణ

షాద్‌నగర్, నవంబరు 28 (ప్రభాతవార్త) : పేద కుటుంబానికి చెందిన యువతి వివాహ సందర్భంగా మండలంలోని కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మానరేందర్ రెడ్డి పుస్తె మెట్టెలను బహూకరించారు. గురువారం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన గూడెం వెంకటయ్య కుమార్తె రమాదేవి వివాహ వేడుకకు అవసరమయ్యే రూ.25 వేల విలువ గల పుస్తె మెట్టెలను నరేందర్ రెడ్డి దంపతులు పెళ్లి కానుకగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామంలోని పేద కుటుంబాల్లో వివాహ వేడుకలు ఉన్నాయంటే చాలు తమవంతుగా సహాయసహకారాలు అందిస్తున్న ఆ దంపతులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు గొల్ల వెంకటయ్య, గూడెం అంజయ్య, మాల అంజయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుపూలే నివాళులు

మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దృశ్యం

శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన శామీర్‌పేటలో ఆయన చిత్రపటానికి పూలమాలను తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు,కాంగ్రెస్ నాయకులు ఎండి అప్జల్‌ఖాన్‌తో పాటు పలువురు నివాళులు అర్పించారు. గురువారం శామీర్‌పేటలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగ చిత్రపటంకు పూలమాల వేసి ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఎండి అప్జల్‌ఖాన్ మాట్లాడుతూ సమాజంలో అందరు సమానమేనని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావుపూలే అని అన్నారు. విద్యావ్యాప్తికి, అంటరాని తనాన్ని రూపుమాపటానికి కృషి చేసిన మహనీయులు మహాత్మాజ్యో తిరావుపూలే అని అన్నారు. ప్రతి ఒక్కరు జ్యోతిరావుపూలే ఆశయసాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, పి.నర్సింహ్మారెడ్డి, ఎండి నిసార్‌అహ్మద్‌ఖాన్, సమీర్‌ఖాన్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిసిపి

పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డిసిపి రాజేష్

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 28,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని నోలీస్‌స్టేషన్‌ను గురువారం డిసిపి రాజేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతిబద్రతలపై ఆయన స్థానిక ఎస్ఐ విజయ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎలాంటి అవాంచనియ సంఘటనలు చోటు చేసుకోకుడ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల పరిశీలన

తలకొండపల్లి నవంబర్ 28,(ప్రభాతవార్త): కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తహసిల్దార్ తలకొండపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం నాడు తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జున ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల పరిస్థితి, వారికి అందిస్తున్న భోజనము వంట పరికరాలు వివరాలను ప్రిన్సిపాల్ రేణుకతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నీ విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని వారితో కలిసి భోంచేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగార్జున, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ రేణుక ఆర్ఐ మంజుల తదితరులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న ప్రముఖులు

దుద్యాల్, నవంబర్ 28, ప్రభాతవార్త: దుద్యాల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో సురేష్ గౌడ్ స్వగృహంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ముదిగిండ్ల కృష్ణ, సినీ నటుడు కాలకేయ ప్రభాకర్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చౌరస్తా వద్ద సర్వీస్‌రోడ్డును పునరుద్ధరించటానికి చర్యలు

తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని వైఎస్ఆర్ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారి పక్కన గల సర్వీస్ రోడ్డును పునరుద్ధరించటానికి తగు చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించటానికి కూడ దోహదపడుతుందని తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా వద్ద కొంత దూరం పాటు సర్వీస్ రోడ్డు ఉండేదని, ఆ రోడ్డు అస్థవ్యస్థంగా మారిందని ఆ సర్వీస్‌రోడ్డును పునరుద్ధరించటానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరటంతో తూంకుంట మున్సిపల్ కమిషనర్ విచ్చేసి సందర్శించి పరిశీలించారు. శామీర్‌పేట గ్రామం మున్సిపల్ పరిధిలోకి వెళ్లటంతో మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. శామీర్‌పేట రాజీవ్‌రహదారి చౌరస్తా, నల్సార్ చౌరస్తాలను ఆయన పరిశీలించారు. శామీర్‌పేట గ్రామం నుంచి పెద్దమ్మ కాలనీకి,నల్సార్‌కు, ఆర్టీసి బస్‌స్టేషన్‌కు వెళ్లటానికి రాజీవ్‌రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డును మరమ్మతు పనులు చేసి సర్వీస్‌రోడ్డు సౌకర్యం కల్గించాలని స్థానికులు కోరారు. సర్వీస్‌రోడ్డు బాగు లేక రాజీవ్‌రహదారిన పక్క నుంచి వాహనాలు వెళ్లటం జరుగుతుందని, దీంతో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్య కూడ ఎదురవుతుందని అన్నారు. సర్వీస్ రోడ్డు ఉంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండవని, ట్రాఫిక్ సమస్య కూడ ఎదురుకాదని స్థానికులు ఆయనకు వివరించారు. దీనికి కమిషనర్ వెంకటగోపాల్ స్పందిస్తూ సర్వీస్‌రోడ్డును పుననిర్మాణం చేస్తే ట్రాఫిక్ సమస్య ఉండదని, రోడ్డు ప్రమాదాలు కూడ జరిగే అవకాశం ఉండదని అన్నారు. సర్వీస్‌రోడ్డు ఆవశ్యకత ఉందని, వాహనదారులకు ఉపయోగపడుతుందని, త్వరలోనే ఈ సర్వీస్‌రోడ్డును అందుబాటులోకి తీసుకవస్తామని కమిషనర్ పేర్కొన్నారు. కమిషనర్ సందర్శించిన సమయంలో స్థానిక నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, వల్లపు కుమార్, వెంకటేశ, రమేశ్, మున్సిపల్ పారిశుద్ధ్యం అధికారి రేణుక, సూపర్‌వైజర్ నరేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేయూత

తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టెన్త్ స్టడీమెటీరియల్‌ను అందజేసిన దాత దాసరి రవి,పాల్గొన్న తదితరులు

శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త

తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు ఉచితంగ స్టడీమెటీరియల్‌ను మాజీ ఎంపిటిసి స్వర్గీయ దాసరి ముత్యాలు కుమారుడు దాత దాసరి రవి అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 60మంది విద్యార్థులకు సుమారు 20వేల రూపాయల విలువ చేసే టెన్త్ స్టడీమెటీరియల్‌ను ఉచితంగ దాత దాసరి రవి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగ దాత దాసరి రవి మాట్లాడుతూ గత ఏడాది కూడ 67మంది విద్యార్థులకు టెన్త్ స్టడీమెటీరియల్‌ను అందజేయటం జరిగిందని, ఈ సారి కూడ 60మందికి అందించటం జరుగుతుందన్నారు. అదే విధంగ వల్లపు కుమార్ ముందుకు వచ్చి పదవతరగతి విద్యార్థులకు ఈవెనింగ్ స్నాక్స్ అందించటానికి 10వేల రూపాయలు విరాళంగ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బి.నర్సింహ్మారెడ్డి, నాయకులు ఎండి అప్సర్, రవీందర్‌రెడ్డి, దాసరి బిక్షపతి, ఆర్.బాల్‌రాజ్, పి.సాయిబాబు, ఆర్.గోవర్ధన్, ఆర్.మహేశ్, బి.రాజేశ్‌గౌడ్, ఎ.సత్యనారాయణ, డి.అనిల్, డి.విష్ణు, డి.స్వామి, ఊరడి వెంకటేశ, డి.నరేశ్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించండి

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 28,(ప్రభాతవార్త): ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలలోనే దాన్యాన్ని విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలోని రైతువేదికలో నూతనంగ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరి కొనుగోలు చేసి రైతులకు అనదంగ రూ.500 బోనస్ చెల్లిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని పెర్కొన్నారు. ముఖ్యంగ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండ ఉండాలని గతంలో ఎప్పుడు లేని విదంగ మండలంలో నాలుగు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు పిఎసిఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, ఈఓ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, మాజి సర్పంచ్ యాదయ్య, నాయకులు సలీమ్, శ్రీనివాస్, ఇద్రీస్, హసన్, అన్వర్, మల్లేష్ పాల్గొన్నారు.



ఏఎంపీ డైరెక్టర్ కరుణాకర్‌ను సన్మానిస్తున్న బీఏఎం కళాశాల అధ్యాపకులు

తెలంగాణ ఉద్యమకారుడికి దక్కిన గౌరవం

షాద్‌నగర్, నవంబరు 28 (ప్రభాతవార్త) : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ విద్యావేత్త టి. కరుణాకర్ ఇటీవలే షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అవకాశం ఇవ్వడం పట్ల బీఏఎం కళాశాల అధ్యాపకుడు ఎలుకుర్తి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఏఎం డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం కరుణాకర్‌ను సన్మానించారు. అనంతరం పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు ఎలుకుర్తి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ప్రముఖ విద్యావేత్త అయిన కరుణాకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. వెంకటయ్య గౌడ్, మణివర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, నీరటి మచ్చేందర్, మల్లికార్జున్, శ్రీకాంత్, ప్రవీణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

షాద్‌నగర్, నవంబరు 28 (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకటేష్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించి, ఆశీర్వచనాలు అందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మురళీమోహన్ (అప్పి), యాదయ్య, గ్రామస్థులు వెంకటయ్య, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కురుమిద్దలో దివ్యాంగులకు ఉచిత బస్ పాస్

యాచారం నవంబర్ 28 ప్రభాతవార్త యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి సహకారం తో దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు అందించినట్లు దివ్యాంగుల నాయకులు మల్కా పురం శివశంకర్ పేర్కొన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో 50 మంది దివ్యాంగులకు హైదరాబాద్ ఆర్టీసీ డిపో 2 అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ తొ కలిసి బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు అంజయ్య, శివరాజ్ గౌడ్ ,దివ్యాం గులు మల్కాపురం శివశంకర్, మహేందర్, సుజాత, బాలమ్మ, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి రావాలంటూ పూజలు

యాచారం, నవంబర్ 28, ప్రభాతవార్త ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి రావాలంటూ యాచారం మండలం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్